రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

- రిమ్స్‌లో వసతులు మెరుగుపర్చాలి
- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్
- దవాఖాన, సహాయ కేంద్రం ఆకస్మిక సందర్శన


రోగులతో మాట్లాడుతున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ఎదులాపురం, డిసెంబర్ 26 : రిమ్స్‌లో రోగులకు ఎప్పటికప్పుడు మెరుగైన వైద్యం అందేలా చూడాలని, వసతులను మెరుగుపర్చాలని డైరెక్టర్ జైసింగ్ రాథోడ్‌కు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సూచించారు. రిమ్స్ దవాఖానను గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా దవాఖానలో వసతులను పరిశీలించారు. చికిత్స పొందుతున్న రోగులతో ముచ్చటించి, వారి ఆరోగ్య బాగోగులను అడిగి తెలుసుకున్నారు. అలాగే డాక్టర్లు, నర్సుల తీరులను అడిగి తెలుసుకున్నారు. సహాయ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గుడిహత్నూర్ మండలం శాంతాపూర్ గ్రామానికి చెందిన రంగారావ్‌ను పరామర్శించి, ఆరోగ్య బాగోగులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని జైసింగ్‌కు సూచించారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు తిరుమల్ గౌడ్, శ్రీరాం నాయక్, మాజీ ఎంపీపీలు రాథోడ్ సజన్, జాదవ్ భీంరావ్, మాజీ ఉపసర్పంచ్ దేవేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రమేశ్, నాయకుడు సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ..

బోథ్, డిసెంబర్ 26 : బోథ్ మండలం సొనాల గ్రామానికి చెందిన సీహెచ్ సకారంకు రూ.16,500 సీఎంఆర్ఎఫ్ మంజూరైంది. కాగా, నేరడిగొండలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

బోథ్ : బాధితులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

బాధిత కుటుంబానికి జనార్దన్ పరామర్శ

నార్నూర్, డిసెంబర్ 26 : మండలంలోని భీంపూర్ గ్రామానికి చెందిన చౌహాన్ లక్ష్మణ్ సతీమణి ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని జడ్పీ మాజీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ గురువారం పరామర్శించారు. మృతి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మనోవేదనకు గురికాకుండా ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఇక్కడ నార్నూర్ సహకార సంఘం చైర్మన్ ఆడే సురేశ్, మాజీ సర్పంచ్ రాథోడ్ విష్ణు, మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాశీం, నాయకులు లోకండే చంద్రశేఖర్, షేక్ మూసబిర్, సుభాష్ తదితరులున్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న జడ్పీ మాజీ చైర్మన్ రాథోడ్ జనార్దన్

అయ్యో 'పాప'ం

- డంప్‌యార్డుకు చెత్త తరలిస్తుండగా వాహనం నుంచి పడిపోయిన నవ జాత శిశువు మృత దేహం
- కేసు నమోదు చేసిన పోలీసులు

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 26 : కన్నతల్లి ఒడిలో ఉండాల్సిన ఓ నవజాత శిశువు.. ఆ ప్రేయకు దూరమై, చెత్తకుండీలో శవమైకనిపించింది. ఈ హృదయ విధారక ఘటన నిర్మల్‌లో చోటు చేసుకున్నది. నిర్మల్ పట్టణంలో డాక్టర్స్ లేన్‌లోని చెత్త తీసుకువెళ్లే మున్సిపల్ సిబ్బంది.. రోజువారీగా గురువారం సైతం ఆటోలో చెత్త సేకరించారు. స్థానిక బంగల్‌పేట్ కాలనీలోని డంప్‌యార్డుకు తరలించే క్రమంలో ఆటోలో నుంచి ఓ కవర్ కింద పడిపోయింది. గమనించిన ఆటో డ్రైవర్ వాహనాన్ని ఆపి కవర్ తెరిచి, చూడగా నవజాత శిశువు(పాప) మృత దేహం కలిపించింది. వెంటనే పోలీసులకు సమాచారం అందిచడంతో వారు పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఏటూరునాగారం ఐటీడీఏ ఏపీవో భీంరావ్ మృతి

కనక భీంరావ్

ఉట్నూర్, డిసెంబర్ 26 : ఏటురునాగారం ఐటీడీఏ ఏపీవో జనరల్‌గా విధులు నిర్వహిస్తున్న కనక భీంరావ్ బుధవారం రాత్రి మృతి చెందారు. ఆయన ఉట్నూర్ ఐటీడీఏ ఏపీవో జనరల్‌గా విధులు నిర్వహించి, అక్కడికి బదిలీపై వెళ్లారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, బుధవారం మృతిచెందారు. కాగా, సొంత గ్రామం అయిన కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం బంబార గ్రామానికి మృతదేహాన్ని తరలించి, గురువారం అంతక్రియలు నిర్వహించారు. ఆయన మరణం తీరని లోటని గిరిజన సంఘాలు సంతాపం వ్యక్తం చేశాయి. భీంరావ్‌కు భార్య, పిల్లలు ఉన్నారు.

రిలే దీక్షా శిబిరంలో నాయకులు

సీఆర్టీల సమస్యలు పరిష్కరించాలి

ఉట్నూర్, డిసెంబర్26 : సీఆర్టీల సమస్యలు పరిష్కరించాలని టీఎస్ టీటీఎఫ్ ఫౌండర్ లక్ష్మణ్ నాయక్, రాష్ట్ర అధ్యక్షుడు వీరు నాయక్, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ జాదవ్ చంద్రకాంత్ డిమాండ్ చేశారు. ఐటీడీఏ ఎదుట చేపట్టిన సీఆర్టీల రిలే దీక్షకు గురువారం వారు మద్దతు తెలిపారు. సీఆర్టీల దీక్షతో గిరిజన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు రవీందర్ నాయక్, కోశాధికారి శ్యాంలాల్, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మంగ్య నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి పాపలాల్, జిల్లా కార్యదర్శి నగేశ్, ధనిష్ పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలి

- డీఎస్పీ గంగారెడ్డి
- సోన్ పోలీస్టేషన్ తనిఖీ

రికార్డులను పరిశీలిస్తున్న డీఎస్పీ గంగారెడ్డి

సోన్, డిసెంబర్ 26 : పోలీస్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకోవాలని డీఎస్పీ గంగారెడ్డి పేర్కొన్నారు. సోన్ మండల కేంద్రంలోని పోలీస్టేషన్‌ను గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను తనిఖీ చేసి, పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నవీన్‌కుమార్, ఎస్ఐ కే గోపి, సిబ్బంది ఉన్నారు.

ఐకేపీ వీవోఏల నూతన జేఏసీ ఎన్నికలు

నూతన కమిటీని ఎన్నుకుంటున్న వీవోఏలు

ఇంద్రవెల్లి, డిసెంబర్26 : మండలంలోని ఐకేపీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న వీవోఏల మండల నూతన జేఏసీ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని రాధాకృష్ణ మందిరం ఆవరణలోని షెడ్‌లో గురువారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. మండలాధ్యక్షుడిగా షేక్ ఫిరోజ్, ప్రధాన కార్యదర్శిగా కోట్నాక్ బారిక్‌రావ్, ఉపాధ్యక్షురాలిగా గిరి మతూర, కోశాధికారిగా ఆత్రం నందిని, కమిటీ సభ్యులుగా జైపాల్, వినోద్, రాందాస్, జానకి, సునీతా, జల్‌దేవి, విజయ్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్‌పై అవగాహన సదస్సు

రైతులకు అవగాహన కల్పిస్తున్న శేఖర్, యోగేశ్

తానూర్, డిసెంబర్ 26 : మండలంలోని ఎల్వీ గ్రామంలో బుధవారం ఉద్యాన, పట్టు పరిశ్రమశాఖ, ప్రి యూనిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రైతులకు ఆయిల్‌పామ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. పంటలపై చర్యలు, పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని పలువురు రైతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో భైంసా డివిజన్ ఏరియా మేనేజర్ అడెపు శేఖర్, ఆయిల్‌పామ్ క్లస్టర్ యోగేశ్, చిన్నారెడ్డి, శంకర్ రైతులు పాల్గొన్నారు.

వీడీసీ కార్యవర్గం

నూతనంగా ఎన్నికైన పెంచికల్‌పాడ్ గ్రామ వీడీసీ కార్యవర్గం

కుంటాల, డిసెంబర్ 26 : పెంచికల్‌పాడ్ గ్రామ నూతన వీడీసీ కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కదం దశరథ్ పటేల్, వైస్ ప్రెసిడెంట్‌గా ఓడముల నర్సయ్య, రైటర్‌గా చంద్రకాంత్, క్యాషియర్‌గా జైకిషన్, సభ్యులుగా వెంకట్ రెడ్డి, భోగ నారాయణ, తుమ్మ సాయన్న, నారాయణ పటేల్, రమేశ్, లింగారెడ్డి, లష్కన్న, పీరన్న ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన సభ్యులను గ్రామస్తులు ఘనంగా సత్కరించారు.

ఏకీకృత పెన్షన్ విధానం సరికాదు

గోడప్రతులను విడుదల చేస్తున్న నాయకులు

ఉట్నూర్, డిసెంబర్ 26 : కేంద్ర ప్రభుత్వం త్వరలో తీసుకరానున్న ఏకీకృత పెన్షన్ విధానాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని రాష్ట్ర కంట్రిబ్యూటరీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ జాదవ్ పేర్కొన్నారు. స్థానిక ప్రెస్‌భవన్‌లో గురువారం పెన్షన్ ఆక్రోష్ గోడపత్రికను విడుదల చేశారు. ఈ విధానాన్ని వ్యతిరేకిస్తూ జనవరి 5న మండల కేంద్రంలోని ఎంపీడీవో మైదానంలో పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. డివిజన్ అధ్యక్షుడు రాథోడ్ ఉపేందర్, ప్రధాన కార్యదర్శి ఆనక అవినాశ్, ఇంద్రవెల్లి మండల అధ్యక్షుడు జాదవ్ మేఘనాత్, నార్నూర్ మండల అధ్యక్షుడు కృష్ణ, గాదిగూడ రంజిత్, సభ్యులు పవన్, దేవు, కైలాష్, శ్రీనివాస్, ప్రశాంత్, రాజులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కోసం కృషి

ఉట్నూర్ రూరల్ : డ్రైనేజీ పనులకు భూమిపూజచేస్తున్న ఎమ్మెల్యే బొజ్జు

ఉట్నూర్ రూరల్, డిసెంబర్ 26 : గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు కృషిచేస్తానని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. మండలంలోని వేణునగర్, లక్కారం, గంగన్నపేట్ గ్రామాల్లో రూ.54 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు గురువారం భూమిపూజ చేశారు. దశలవారీగా అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, పీఆర్ డీఈ రమేశ్, నాయకులు మర్సుకోల తిరుపతి, ఖయ్యూం, నిస్సార్, గొల్లపెల్లి నర్సయ్య, జాడీ రాజేశ్వర్, దాసండ్ల ప్రభాకర్, చంద్రయ్య, ఎక్బాల్, దూట రాజేశ్వర్, అచ్చ దేవానందం, అర్కిల్ల అశోక్, గోల్లే పవన్ కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు. చదువులకు ఆర్థిక సాయం

ఉట్నూర్, డిసెంబర్ 26 : ఆదివాసీ ఉద్యమ నాయకుడు ఉయిక సంజీవ్ మృతి చెందగా ఆయన కూతరి చదువుల కోసం ఎమ్మెల్యే రూ.50 వేల సాయం అందించారు. పలువురు నాయకులు ఉన్నారు.

ఉట్నూర్ రూరల్, డిసెంబర్ 26 : మండలంలోని రాంజీ గోండ్ నగర్ గ్రామానికి చెందిన నిరుపేద అంజలీకి ఎమ్మెల్యే రూ.15 వేలను నాయకుల ద్వారా అందించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ బానోత్ జైవంత్ రావు, పీఏ భుజంగరావు, మాజీ సర్పంచ్ మర్సుకోల తిరుపతి, ఖయ్యూం, నాయకులు దేవానందం, రాజు, దూట మహేందర్, తిరుపతి, రాజన్న, రాధాబాయి, సిడాం కౌసల్య, భాగ్యలక్ష్మి, రాజమణి, రాజవ్వ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు ఆడే నూర్ సింగ్

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ఎదులాపురం, డిసెంబర్ 26 : ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కారించాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు ఆడే నూర్ సింగ్ డిమాండ్ చేశారు. స్థానిక బీసీ భవన్‌లో గురువారం తెలంగాణ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. వివిధ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని తీర్మానం చేశారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆడే నూర్ సింగ్, న ర్ర నవీన్ యాదవ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు విట్టల్ గౌడ్, జిల్లా వ ర్కింగ్ ప్రెసిడెంట్ జాదవ్ ప్రకాశ్, రాష్ట్ర కార్యదర్శి మోహన్ సింగ్, జిల్లా కో శాధికారి ముజీబ్, జిల్లా గౌరవాధ్యక్షుడు దాసరి బాబు, నాయకులు సం తోష్, రమేశ్, రామేశ్వర్, గణేశ్, రాజేశ్వర్, దేవిచంద్, వేణు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి


సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఎదులాపురం, డిసెంబర్ 26 : ఆదివాసీ సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. పట్టణంలోని వినాయక చౌక్‌లో గల శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో వనవాసి కల్యాణ పరిషత్ మడావి తుకారం కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై, అందజేశారు. ఈ కార్యక్రమంలో మెస్రం జంగు, జిల్లా అధ్యక్షుడు విశ్రాంత టీచర్ వినాయక్ రావ్, డాక్టర్ తొడసం చందు, చెన్న నర్సింగ్ రావ్, నాగేశ్వర్, ఆత్రం సతీశ్, మహేశ్, గణేశ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అంబేద్కర్ సంఘాల ఐక్య పోరాట సమితి అధ్యక్షుడు అల్లూరి భూమన్న

రాజ్యాంగంపై దాడులను ఖండిస్తున్నాం

ఎదులాపురం, డిసెంబర్ 26 : అంబేద్కర్ వాదం, రాజ్యాంగంపై జరుగుతున్న దాడులను ఖండిస్తున్నామని అంబేద్కర్ సంఘాల ఐక్య పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు అల్లూరి భూమన్న పేర్కొన్నారు. స్థానిక అంబేద్కర్ భవనంలో గురువారం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లంటి నవీన్, ప్రధాన కార్యదర్శి దర్శనాలు నగేశ్, తుల్జాపూర్ శోబతాయి, నిమ్మల ప్రశాంత్, ఈర్ల దయాకర్, అగ్గిమల్ల గణేశ్, కుమ్మరి సత్యనారాయణ, సూరం రాహుల్, సూరం భూమన్న, మైస విటల్, వెంటపర్తి ఉషన్న, బెర శ్రీనివాస్, మొదలగు నాయకులు పాల్గొన్నారు

రాష్ట్రస్థాయి పోటీలకు తరలిన క్రీడాకారులు

ఎదులాపురం, డిసెంబర్ 26 : సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఆదిలాబాద్ జిల్లా క్రీడాకారులు.. గురువారం ఉదయం హైదరాబాద్‌కు బయల్దేరారు. డీవైఎస్‌వో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కలెక్టర్ సహకారంతో హైదరాబాద్, వరంగల్, కరీంనగర్‌కు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి, క్రీడాకారులను తీసుకెళ్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో రాణించి జిల్లాకు పేరు తేవాలని ఆకాంక్షించారు.

ఘనంగా సీపీఐ శత వార్షికోత్సవం

ఎదులాపురం, డిసెంబర్ 26 : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో గురువారం సీపీఐ శత వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుంచి నాయకులు ర్యాలీ తీశారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. కుంటాల రాములు, అరుణ్ కుమార్, అమిన బేగం, ఫాషా, బుర్రి సత్యాజీ తదితరులు పాల్గొన్నారు. అలాగే సీపీఐ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌక్ నుంచి పాల బస్టాండ్ సభ స్థలి వరకు ర్యాలీ తీశారు. పార్టీ జెండాను ఆవిష్కరించి అమరువీరులను స్మరిస్తూ మౌనం పాటించారు. సీనియర్ నాయకులు చంద్రమౌళి, జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి నారాయణ స్వామి, సీనియర్ నాయకులు కట్ట కిష్టయ్య, కట్ట కృష్ణస్వామి, వెంకటస్వామి, దేవిదాస్, మేస్రం భాస్కర్, గేడం కేశవ్, ఎస్కే ఉస్మాన్, గంగయ్య, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో సీపీఐ సీనియర్ నాయకులు కట్ట చంద్రమౌళి, కట్ట కృష్ణ స్వామి ఆధ్వర్యంలో పాత బస్టాండ్ ఎదురుగా బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ముఖ్యతిథులుగా సీపీఐ ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి జీ నారాయణ, ఆదిలాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్, కార్యవర్గ సభ్యులు చిల్కా దేవిదాస్, మెస్రం భాస్కర్ పాల్గొని, అంబేద్కర్ చౌక్ నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ తీశారు. జిల్లా కౌన్సిల్ సభ్యులు గంగారెడ్డి, కేశవ్, షేక్ ఉస్మాన్, గం గయ్య, సీపీఐ అనుబంధం గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు పాచ్చిరాం, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు షేక్ తబ్రేజ్, సీపీఐ సీనియర్ నాయకులు కిష్టయ్య, వెంకటస్వామి, గణపతి, గజ్జరాం, వసంత్, రాంరెడ్డి, రాజన్న ఉన్నారు.

ఇరువర్గాలుగా వేడుకలు..

సీపీఐ శతజయంతి వేడుకల్లో స్వల్ప ఉద్రిక్తత నెలకొన్నది. ఒక వర్గంగా ఉన్న నాయకులు రెండు వర్గాలు వేర్వేరుగా నిర్వహించారు. పైగా ఒకరిపై ఒకరు మాటల యుద్ధం చేసుకున్నారు. ఒకరి ఇంటి పార్టీ కాదని, ప్రజల కోసం పోరాడేదని పేర్కొనారు. ఎక్కడపడితే అక్కడ ఫ్లెక్సీల్లో ఒకరిద్దరి ఫొటోలు పెడితేనే పార్టీలో పని చేస్తున్నట్టా? మిగతా వారు పనిచేయునట్టా..? అంటూ విరుచుకుపడ్డారు. ఇతర పార్టీలు, నాయకుల్లో చర్చనీయాంశంగా మారింది.

బోథ్, డిసెంబర్ 26 : ప్రజలు, నిరుద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారానికి సీపీఐ నిరంతరం పోరాటం చేస్తుందని బోథ్ పట్టణాధ్యక్షుడు నరేశ్ అన్నారు. సీపీఐ శతవార్షికోత్సవాల సందర్భంగా సంబురాలు నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. గోవర్ధన్, దాస్, భోజన్న, గోదావరి, నరేశ్, మున్సిఫ్, కార్తిక, నితీశ్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

భైంసా, డిసెంబర్ 26 : పట్టణంలోని గడ్డెన్న కాకా నిలయంలో గురువారం పలువురు లబ్ధిదారులకు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఫారుక్ అహ్మద్ సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. హైమన్ నాజ్‌కు రూ.60 వేలు, గంగాధర్‌కు రూ.60 వేలు, సుల్తానాబేగంకు రూ.21,500, అల్మాస్ ఖా న్‌కు రూ.20 వేలు మంజూరైనట్లు పేర్కొన్నారు. ఏఎంసీ డైరెక్టర్ దత్తురాం పటేల్, ఖాలీద్, ఆళా ఉన్నారు.

రైతుల్లో ఆందోళన

భీంపూర్, డిసెంబర్ 26 : వాతావరణ మార్పుతో రైతులు ఆందోళన చెందుతున్నారు. భీంపూర్ మండలంలో పత్తి పంట చివరి దశలో ఉండగా, కంది కోతకు సిద్ధంగా ఉన్నది. కొందరు రైతులు కంది కూడా తీస్తున్నారు. ఈ నేపథ్యంలో అకాల వర్షం కురిస్తే అసలైన సమయంలో పంటలు నష్టపోతాయని రైతులు ఆవేదన వ్యక్తం జేస్తున్నారు

గిన్నేరా రాయిసెంటర్ నూతన కార్యవర్గం

గిన్నేరా రాయిసెంటర్ నూతన కమిటీ సభ్యులు

ఇంద్రవెల్లి, డిసెంబర్ 26 : మండలంలోని గిన్నేరా రాయిసెంటర్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సార్‌మేడిగా మెస్రం దుర్గు, ఉపమేడీలుగా కోడప శ్రీరాం, కుమ్ర లక్ష్మణ్, గిత్తేదార్‌గా మడావి లక్కు, ఖజన్‌దార్‌గా యేర్మ జంగు, సలహాదారులుగా హెచ్‌కే రామారావ్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కెస్లాపూర్ రాయిసెంటర్ గిత్తేదార్ కోట్నాక్ బారిక్‌రావ్, ఆయా గ్రామాల పెద్దలు దేవ్‌షావ్, మెస్రం ఆనంద్‌రావ్, కోరెంగా సుంగు, మెస్రం ఇస్తారి, మెస్రం భీంరావ్, అనక లంకు, మడావి బాధు, కేశవ్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటేషన్ విధానాన్ని విరమించుకోవాలి

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 26 : ప్రభుత్వం ఉపాధ్యాయులను కేజీబీవీల్లోకి డిప్యూటేషన్‌పై పంపించే ఆలోచనను విరమించుకోవాలని ఎస్టీయూఏ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు భూమన్న యాదవ్ గురువారం ఒక ప్రకటలో డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని 17 రోజులుగా సమగ్ర శిక్షా ఉద్యోగులు సమ్మె చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వారి సమస్యలను తక్షణమే పరిష్కరించి, వారిని విద్యాశాఖలో విలీనం చేయాలని కోరారు.

పత్తి కొనుగోళ్ల నిలిపివేత

బోథ్, డిసెంబర్ 26 : బోథ్ మార్కెట్ పరిధిలోని జిన్నింగ్ ఫ్యాక్టరీల్లో సీసీఐ ఆధ్వర్యంలో చేపడుతున్న పత్తి కొనుగోళ్లను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి విఠల్ తెలిపారు. ఆయా జిన్నింగ్ ఫ్యాక్టరీల్లో పత్తి నిల్వలు పేరుకుపోయిన కాణంగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. నేరడిగొండలోని దర్శన్ ఇండస్ట్రీస్‌లో శుక్రవారం వరకు, పొచ్చెరలోని సాయిబాబా మిల్లులో 30 వరకు, బోథ్‌లోని స్వప్న, రఘువేంద్ర, సాయిదత్త, సొనాలలోని గురు సాహెబ్ చంద జిన్నింగ్ ఫ్యాక్టరీల్లో జనవరి 1 వరకు కొనుగోళ్లు ఉండవని వివరించారు. అనంతరం యథావిధిగా కొనుగోళ్లు ఉంటాని, రైతులు సహకరించాలని కోరారు.

ఫైర్‌స్టేషన్ అధికారిగా రవి

ఫైర్ ఆఫీసర్ రవి

భైంసా, డిసెంబర్ 26 : భైంసా అగ్నిమాపక కేంద్రం నూతన అధికారిగా ఎం రవి నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం ఇన్‌చార్జి అధికారి శ్రీనివాస్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఉట్నూర్ అగ్నిమాపక కేంద్రంలో డ్రైవర్‌గా విధులు నిర్వహించిన ఆయన, ఉద్యోగోన్నతిపై ఇక్కడికి వచ్చారు. రెండేళ్లుగా కేంద్రంలో ముగ్గురు అధికారులు ఇన్‌చార్జి బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

ట్రాక్టర్‌ను ఢీకొని ఒకరి మృతి

ఇంద్రారెడ్డి (ఫైల్)

భైంసా టౌన్, డిసెంబర్ 26 : మండలంలోని వానల్‌పాడ్ వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కుంటాల మండలం విట్టాపూర్‌కు చెందిన ఏలేటి ఇంద్రారెడ్డి (35) మృతి చెందాడు. రూరల్ ఎస్ఐ మాలిక్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇంద్రారెడ్డి బైక్‌పై భైంసాకు వస్తుండగా, వానల్‌పాడ్ వద్ద ట్రాక్టర్‌ను ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలై, అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని భైంసా ఏరియా దవాఖానకు తరలించారు. మృతుడికి భార్య, కొడుకు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.